



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల

నిర్మల్ - కొమరం భీం

ఆసిఫాబాద్

సోమవారం 02 జూన్ 2025 పేజీలు 03


# నకిలీ విత్తనాలు,

## ఎరువుల పై ఉక్కు పాదం



**- నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా - ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, జూన్ 1 సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో నకిలీ విత్తనాలను పూర్తిగా అరికట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో సిసిఎస్ బృందం ఆధ్వర్యంలో పోలీసు టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని వారం రోజుల వ్యవధిలో మూడు కేసులను నమోదు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. మూడు కేసులలో ఏడుగురి పై కేసు నమోదు చేసి, ఐదుగురిని అరెస్టు చేశామని తెలిపారు. అమాయక రైతులను ఆదివాసి రైతులకు నకిలీ విత్తనాలను అందించి మోసం చేసే ఏ ఒక్కరిని జిల్లా పోలీస్ యంత్రాంగం విడిచి పెట్టదని తెలిపారు. వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని పేర్కొన్నారు. నకిలీ విత్తనాల రవాణా విక్రయాలపై జ ప్రత్యేక దృష్టి సారించి నిఘా వ్యవస్థను అప్రమత్తం చేయడం జరిగిందని నకిలీ విత్తనాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, రైతులు ప్రభుత్వం ద్వారా గుర్తించబడిన దుకాణాలలో నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసే ముందు విత్తన ప్యాకెట్లపై సరైన లేబుల్ మరియు తయారీ తేదీ, ఎక్స్పైరీ తేదీ ఉండేలా చూసుకోవాలని, విత్తనాలను తీసుకున్న తర్వాత దుకాణ యజమాని వద్ద నుండి బిల్లును తీసుకోవాలని సూచించారు. ఎవరైనా నకిలీ విత్తనాలను, లూజ్ విత్తనాలను అమ్మితే సమాచారాన్ని డయల్ హండ్రెడ్ లేదా 8712659965 నెంబర్ కి సమాచారం అందజేయాలని, అందజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు.తెలియజేశారు. నమోదైన మూడు కేసులలో ఇచ్చోడ మండలంలో నలుగురిపై కేసు నమోదు కాగా, బేల మండలంలో ఇద్దరిపై కేసు నమోదవడం జరిగిందని, శనివారం తలమడుగు మండలంలో ఒకరిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మూడు కేసులలో దాదాపు 78 నకిలీ విత్తన ప్యాకెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని అదేవిధంగా బేల నందు నమోదైన కేసులో 10 కిలోల లూజ్ విత్తనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ పోలీసు సిసిఎస్ బృందాలు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తూ నకిలీ విత్తనాల ను అరికట్టడం జరుగుతుందని తెలిపారు. గతంలో కేసులు నమోదైన వారిపై ప్రత్యేకంగా దృష్టి సారించి వారి కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

కార్మిక వ్యతిరేక లేబర్ కొడులను

# రద్దు చేయాలి

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్**

**తిర్యాణి, సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కొడులను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ డిమాండ్ చేశారు.ఆదివారము తిర్యాణి మండలా కేంద్రంలోని కుమురం భీం కమ్యూనిటీ హాల్ లో భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీమండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు 50 సంవత్సరాలు నిండిన వారికి కనీస పెన్షన్ 5000 రూపాయలు చెల్లించాలని,అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అన్నారు,పిల్లల పెళ్లిలకు రూ.2 లక్షల, మెటర్నేటి 1లక్ష ఇవ్వాలని,ప్రమాదంలో మరణిస్తే 25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్ థంబ్ ను వెంటనే తొలగించాలని,పాత పద్ధతిలోనే క్లయమ్స్ కొనసాగించాలని పేర్కొన్నారు,రాష్ట్రంలో ఖాళీగా ఉన్న లేబర్ ఆఫీసర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయి అంటూ మండి పడ్డారు కేంద్ర ప్రభుత్వం కార్మికులు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మికుల చట్టాల నుంచి 29 కార్మిక చట్టాలను విడదీసి నాలుగు లేబర్ కోడులుగాతయారుచేశారని ,వీటిని వెంటనే రద్దుచేసి 44 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.జులై 9న జరిగే దేశ వ్యాపిత సమ్మెను




కార్మికులందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్మికులు అధ్యక్షుడు జంగు, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగం మోగిలి గౌడ్,సీనియర్ నాయకులు వెంకన్న, సంతోస్, రవి,భీం రావు,లక్ష్మణ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

సాంస్కృతిక కార్యక్రమాల విజేతలకు

# బహుమతుల ప్రధానం

**జన్నారం, జూన్ 1, సూర్య మేజర్ న్యూస్ :**

క్విజ్, సైన్స్ ఫెయిర్, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాలు, ట్రెజర్ హంట్ లాంటి పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శనివారం బహుమతులు అందజేశారు. ఇషిక ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ సంస్థ అధిపతి పంచెర్పుల రఘువర్మ మాట్లాడుతూ ఇషిక సంస్థ ద్వారా ఐటీ, నాన్ ఐటీ, బ్యాంకింగ్, ఇండస్ట్రీకి సంబంధించిన శిక్షణలు పెద్దలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఇప్పటివరకు 60 మందికి పైగా విద్యార్థులు శిక్షణ పొందగా అందులో 16 మంది మంచి జీతభత్యాలతో స్థానికంగా ఇతర ప్రాంతాల్లో వర్క్ ఫ్రమ్ హోం అవకాశాలు పొందారని అన్నారు. ఇటీవల కాలంలో ఇషిక సంస్థ పిల్లల కోసం వేసవి శిబిరంను ప్రారంభించి 40 మంది విద్యార్థులతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, పిల్లలు ఆసక్తిగా కంప్యూటర్ నేర్చుకుంటూ భవిష్యత్తు కెరియర్ ను కనుగొంటున్నారన్నారు. అన్ని పోటీలలో బాలుర జట్టు విజయం సాధించగా బాలికల జట్టుతో పోటీ పడుతూ గౌరవాన్ని గెలుచుకుందన్నారు.




వడ్డీ వ్యాపారులపై

# కొరడా

**- జిల్లా వ్యాప్తంగా 11 మండలాలలో 20 బృందాలచే ఆకస్మిక దాడులు**

**ఆదిలాబాద్, :జూన్ 1లో మేజర్ న్యూస్ :**



రైతులు, అమాయక ప్రజల నడ్డి విరుస్తూ వారి రక్తాన్ని పిండి పీడిస్తున్న వడ్డీ వ్యాపారులపై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రెండవసారి ఏకకాలంలో 11 మండలాలలో 20 బృందాలచే ఆకస్మిక దాడి నిర్వహించడం జరిగిందని ప్రజల వద్ద వడ్డీ పేరుతో వారి నడ్డి విరుస్తూ ప్రజల రక్తాన్ని పిండి పీలుస్తున్న అక్రమ వ్యాపారస్తుల పై జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి అన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమ వ్యాపారాలు నిర్వహించకుండా కఠినమైన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేస్తూ వారి ఆటలను కట్టడి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో శనివారం ఏకకాలంలో 11 మండలాలలో 20 బృందాలచే దాడులు నిర్వహించగా 11 కేసుల నమోదు అయినట్లు వివరించారు. వడ్డీ వ్యాపారుల వద్ద నుండి ప్రామిసరీ నోట్లు, బ్యాంకు చెక్కులు, రిజిస్టార్లు, స్థలాల ఇళ్ళ డాక్యుమెంట్లు, వంటి వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అమాయక ప్రజలను మోసం చేస్తూ ప్రజల అవసరాలకు అధిక వడ్డీలను వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ లైసెన్స్ లేకుండా వడ్డీ వ్యాపారం నిర్వహించడం చట్టరీత్యా నేరం అని తెలియజేస్తూ, వడ్డీకి డబ్బులు ఇచ్చి దానికి బదులుగా భూమిని తమ పేర్లపై సేల్ డీడ్లను చేసుకోవడం మోసం, చట్టరీత్యా నేరం, అమానుషమని పేర్కొన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# ఘనంగా సిపిఐ పార్టీ పట్టణ మూడవ మహాసభలు

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్

**రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్.**

సీపీఐ పార్టీ క్యాతనపల్లి మున్సిపాలిటీ పట్టణ 3వ మహాసభలు రామకృష్ణాపూర్ లో ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా రాజీవ్ చౌక్ నుండి సూపర్ బజార్ వరకూ భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది అనంతరం రైల్వే స్టేషన్ లోనే కమ్యూనిటీ హాల్ లో మీటింగు నిర్వచించడం జరిగింది, ముందుగా పార్టీ సీనియర్ నాయకులు గోపు సారయ్య జెండా ఆవిష్కరణ కసారపు లింగా రావు అమరవీరుల స్థూపానికి నివాళ్ళు అర్పించిన తర్వాత మహాసభ ప్రారంభించడం జరిగింది, దీనికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేనా శంకర్ గారు జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ లు పాల్గొని మాట్లాడరు. ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి దేశంలో బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను అంతమొందిస్తామని బహిరంగ ప్రకటనలు చేస్తూ మావోయిస్టులపై ఏకపక్ష దాడులు చేస్తూ 2026 లో మావోయిస్టుల లేకుండా చేస్తామని బిజెపి ప్రభుత్వం ప్రకటించడం సత్యం దూరం దేశంలో సైనికుల మీద ప్రజల మీద ఉగ్రవాదుల దాడులు చేసిన వారిని వదిలి దేశంలో అసమానతలు పోవాలని పోరాడే కమ్యూనిస్టులను తుదమొట్టిస్తామనేటువంటి ఆలోచన బిజెపి ప్రభుత్వం విడనాడాలని




కోరుతున్నాం. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై మాట్లాడితే దేశద్రోహులనే ముద్ర వేయడం నియంత పాలనకు నిదర్శనం. బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఈ దేశంలో నిరుద్యోగ సమస్య రూపుమాపలేదు విద్యార్థులకు ఉన్నత విద్య అందలేదు పేద వర్గాలకు వైద్య సదుపాయం అందలేదు కార్మిక వర్గానికి సమాన పనికి సమాన వేతనాలు అందడం లేదు ఇట్లాంటి సమస్యలు పరిష్కరించకుండా ప్రజల మధ్య విభేదాలు సృష్టించి దేశంలో అధికారంలో




ఉండడం కోసం ఎంతటి అఘాయిత్యానికైనా పాల్పోవడం బీజేపీకి అలవాటయింది. అసమానతలు పోకుండా ప్రజల జీవన విధానంలో మార్పు రాకుండా ఈ దేశంలో ఎర్రజెండాను రూపుమాపడం బిజెపి పగటి కలగానే ఉంటుంది అని అన్నారు. నూతన కమిటీని మహాసభలో 45 కౌన్సిల్,17 కార్యవర్గం ను ఎన్నుకున్నారు. కార్యదర్శి గా మిట్టపల్లి శ్రీనివాస్ ను మహాసభ s ా ని ్ ల ి ఎన్నుకుంది. అధికారికంగా జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు, రేగుంట చంద్రశేఖర్,జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య, భీమనాధుని సుదర్శన్, లింగం రవి,దాగం మల్లేష్, జిల్లా సమితి సభ్యులు మిట్ట పెల్లి ఫౌల్ పేర్క సంపత్ వనం సత్యనారాయణ నక్కేవెంకట స్వామి కాదండి సాంబయ్య పార్టీ ప్రజా సంఘాల నాయకులు గాజుల మణెమ్మ మామిడి గోపీ గుమస మల్లేష్ మాదాసు శంకరయ్య పోతర్ల రాములు వంగర రాజేశ్వర్ రావు బొయపోతుల కొమరయ్య మరాపెల్లి రవి మద్దెలా శంకర్ ఎండి హుస్సేన్, లక్కీ రెడ్డి రాజిరెడ్డి జెట్టి మల్లయ్య గుడిసెల గురవయ్య జంగపెల్లి సత్తన్న పిట్ట్ కార్యదర్శులు గాండ్ల సంపత్ ముకుంద రెడ్డి హారి రామ కృష్ణ గొల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

---

# ఎమ్మెల్యే చేతుల మీదుగా ల్యాప్ టాప్ అందజేత

## - విద్యార్థులు ప్రపంచ స్థాయి జ్ఞానాన్ని పొందాలి

## - బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

**కాసిపేట,జూన్ 1, సూర్య మేజర్ న్యూస్**

కాసిపెట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన తీగల శ్రీనివాస్ రావు సుజాత ల కుమారుడు ఆశ్రిత్ ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ క్యాంప్ కార్యాలయంలో శాలువతో సన్మానించి ల్యాప్ టాప్ ని



అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల ప్రపంచంతో పోటీ పడే విదంగా చదువులో ముందుకు సాగాలన్నారు. ఉన్నత విద్య ద్వారానే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. విద్యార్థుల ఉన్నత విద్యాబ్యాసానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. జాతీయ స్థాయి జెఈఈ ఎంట్రెన్స్ ద్వారా మంచి ర్యాంక్ సాధించి సెంట్రల్ యూనివర్సిటీ లో ప్రవేశం పొంది విద్యను అభ్యసిస్తున్న తీగల ఆశ్రిత్ ని భవిష్యత్ లో గొప్ప స్థాయిలో ఉండాలని ఆశీర్వదించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి విద్యార్థుల ఉన్నత విద్యను ప్రోత్సహించాలని ఉద్దేశ్యంతో వారికి ల్యాప్ టాప్ లను అందజేసిందన్నారు. ఎల్లప్పుడూ విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు .అనంతరం కాంగ్రెస్ పార్టీ కాసిపెట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ మాట్లాడుతూ మండలం నుండి సెంట్రల్ యూనివర్సిటీలో విద్యానభ్యసించే ఆశ్రిత్ ని అభినందించారు. అనంతరం బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ని తీగల శ్రీనివాస్ రావు కాసిపెట మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్ డి ఓ హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ కాసిపెట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్,ప్రధాన కార్యదర్శి మైదం రమేష్, నాయకులు మెరుగు శ్రీనివాస్, విద్యార్థి తండ్రి తీగల శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

---

# జర్నలిస్ట్ మృతికి సంతాపం

**కాసిపేట, జూన్ 1, సూర్య మేజర్ న్యూస్**



సీనియర్ జర్నలిస్ట్ మునీర్ మృతికి పలువురు సంతాపం తెలిపారు. ఆదివారం కాసిపేట ప్రెస్ క్లబ్ లో ఇటీవల మరణించిన సీనియర్ జర్నలిస్ట్ మునీర్ మృతికి సంతాపం తెలిపి, మౌనం పాటించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ హెచ్ రవీందర్, ఏ లింగస్వామి, నజీర్, తెలంగాణ కళాకారుడు సుందిళ్ల రాజయ్య, సామాజిక ప్రజా స్పందన వేదిక కన్వీనర్ సిలోజు మురళి, జెఏసీ కన్వీనర్ చిన్న భీమయ్య, మాజీ జడ్పిటిసి రౌతు సత్తయ్య, వాసుదేవ్, దాసరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

---

# రాష్ట్ర ప్రభుత్వ సలహాదారును మర్యాదపూర్వకంగా కలిసిన - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,జూన్ 01, సూర్య మేజర్ న్యూస్ :**

ఈ నెల 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొనేందుకు జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలోని సింగరేణి అతిథి గృహానికి విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్, పౌర సంబంధాలు) హర్కర వేణుగోపాల్రావును జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మర్యాద సోమవారం పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్రావు, జిల్లా పౌరసంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, తహశిల్దార్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



---

# తడిసిన వరి ధాన్యాన్ని సహితం కొనుగోలు చేయాలి

## - బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**సోన్, జూన్ 1 సూర్య మేజర్ న్యూస్:**

మండలం లోని పాక్పట్ల గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు. రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, తడిసిన ధాన్యం ను సైతం ప్రభుత్వం పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశించారు. కొనుగోలు



ప్రక్రియలో జాప్యం పై ఆరా తీశారు. తప్పు, మ్యాచర్ పేరుతో రైతులను మోసగిస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. రైతులను దోపిడి చేసే రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు రావుల రాంనాథ్, సరికెల గంగన్న, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, నాయకులు రమేష్ రెడ్డి, జక్క రాజేశ్వర్, నర్సారెడ్డి, ముత్యం, నర్సయ్య, గంగారెడ్డి, భీముడు, పోషెట్టి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

---

## సులబ్ వర్కర్ సమస్యలను పరిష్కరించాలని

# జూన్ 5 న హెడ్ ఆఫీస్ ముందు ధర్నా

## - ఐఎఫ్టియు సులబ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి బ్రహ్మానందం

**రామకృష్ణాపూర్, జూన్ 01, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్లో ఐఎఫ్టియు కార్యాలయంలో సింగరేణి సులబ్ వర్కర్స్ సమస్యల పైన డివిజన్ కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టియు సులబ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి బ్రహ్మానందం పాల్గొని మాట్లాడుతూ.. సింగరేణిలో పనిచేసే సులబ్ కార్మికులకు ఈ.ఎస్.ఐ - ఈ.పీ.ఎఫ్. బోనస్ సౌకర్యం కల్పించలనిఅన్నారు. సింగరేణిలో సుమారు 200 మంది సులబ్ కార్మికులు ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఏజెన్సీ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్నారు. వీరికి చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించాలి అన్నారు. ఈ సులబ్ కాంప్లెక్స్ లను సింగరేణి యాజమాన్యం నిర్వహిస్తుందని ఒక్కొక్క సులబ్ కాంప్లెక్స్ కు నెలకు సుమారుగా 25 వేల రూపాయలు సులబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఏజెన్సీకి సింగరేణి యాజమాన్యం చెల్లిస్తుందని ప్రతి కాంప్లెక్స్ కు ఒక కాంట్రాక్టు




కార్మికుడు 30 రోజులపాటు పనిచేస్తున్నాడని కానీ ఈ కార్మికులకు ఎలాంటి భద్రత లేదని ప్రస్తుతం సింగరేణి యాజమాన్యం ఇతర కాంట్రాక్టు కార్మికులకు అమలు చేస్తున్నట్టు హెచ్ డి ఎఫ్ సీ బ్యాంకు ద్వారా సులబ్ కాంప్లెక్స్లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు కూడా ఎక్స్ గ్రేసియా సౌకర్యం కల్పించాలని, పెండింగ్లో ఉన్న ఏరియర్స్ ని తక్షణమే చెల్లించాలని, ఈ ఎస్ ఐ, - ఈ పి ఎఫ్ అమలు చేయాలని ఇతర కాంట్రాక్టు కార్మికులకు చెల్లించినట్లుగా 8.33% బోనస్ అమలు చేయాలని, పని భద్రత కల్పించాలని,చాలా సులబ్ కాంప్లెక్స్ లు రిపేర్ లో ఉన్నాయని వెంటనే వాటిని రిపేర్ చేయించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సులబ్ డివిజన్ నాయకులు గజ్జి మల్లేష్, ముత్యాల వెంకటేష్, అప్పారావు, నాగరాజు, శ్రీనివాస్, మల్లయ్య, నర్సయ్య, సత్యం, పంజమ్, ఈశ్వరమ్మ, లక్ష్మి, మల్లు, ప్రెస్కిళ్ళ, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా తెలంగాణా ఉద్యమ జర్నలిస్టుగా రాజేశంకు సన్మానం

**శ్రీరాంపూర్, జూన్ 1, సూర్య మేజర్ న్యూస్:** తెలంగాణా జర్నలిస్ట్ ఫోరమ్ (టీజేఎఫ్) మంచిర్యాల తూర్పు జిల్లా నుంచి పాల్గోని రాష్ట్ర సాధనకు కృషి చేసిన కోల్బెల్ట్ సీనియర్ రిపోర్టర్(నమస్తే తెలంగాణా)టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ల రాజేశంను జిల్లా తెలంగాణా ఉద్యమ జర్నలిస్టుగా గుర్తించి టీజేఎఫ్ రజతోత్సవ సభలో రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతు కొల్బెల్ట్ సీనియర్ రిపోర్టర్ స్వర్గీయ ఎండీ మునీర్ సారధ్యంలో సింరేణి జేఏసీకి కో కన్వీనర్ గా, సకల జనుల సమ్మెలో 44 రోజుల ధీక్షలో పాల్గోనడమే కకుండా సాగరహారం, మిలీనియం మార్చ్ పోరాడి, జర్నలిస్టా తన వంతు వార్తా కథనాలతో కార్మికులను, ప్రజలను చైతన్య పరిచి ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించారని చెప్పారు. తెలంగాణా



జర్నలిస్ట్ ఫోరంతో రాష్ట్ర సాధనకు చలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గోని ఉద్యమించారని చెప్పారు. మలిదశ ఉద్యమం మొదలయైన 2001 నుంచి భాస్కర్ల రాజేశం ప్రతీ ఉద్యమంలో చురకైన పాత్ర పోషించారని చెప్పారు. తెలంగాణా ఉద్యమంలో తన కృషిని గుర్తించి జిల్లా తెలంగాణా ఉద్యమ జర్నలిస్టా గుర్తించి సత్కరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాజేశం మాట్లాడుతు మలిదశ తెలంగాణా ఉద్యమం మొదటి రోజు జల విహార్లోని కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీ స్థాపన నుంచి తాను రాష్ట్ర సాధనలో పాల్గొని పోరాడారని చెప్పారు. తన కృషిని గుర్తించి జిల్లా తెలంగాణా ఉద్యమ జర్నలిస్టా సత్కరించడం పట్ల టీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఉమేష్, ప్రధాన కార్యదర్శి చెట్ల రమేష్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**నేరడిగొండ జూన్ 1 సూర్యా మేజర్ న్యూస్:** రాథోడ్ బాబురావు రాథోడ్ జనార్ధన్ ఆడే గజేందర్. మండలంలోని సూర్య గార్డెన్ లో నిర్వహించిన జాదవ్ హరిలాల్ హిరాబాయి పదవి



విరమణ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పదవీ విరమణ ప్రతి ఒక్కరికి తప్పదని మాజీ జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ అన్నారు . మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాబురావు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా సర్వే ల్యాండ్ రికార్డ్ డిపార్ట్మెంట్లో పనిచేసే పదవీ విరమణ పొందుతున్న జాదవ్ హరిలాల్ ప్రశాంతమైన జీవితం గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## లెదర్ పార్క్ జిల్లా,

### పట్టణ జేఏసీ అడహక్ కమిటి ఏర్పాటు

**మందమర్రి, జూన్ 1, సూర్య మేజర్ న్యూస్.** లెదర్ పార్క్ సాధన సమితి ఆధ్వర్యంలో లెదర్ ఇండస్ట్రియల్ పార్క్ మందమర్రి పట్టణ, మంచిర్యాల జిల్లా జె.ఏ.సి లను ఎన్నుకున్నామని లెదర్ పార్క్ సాధన చర్మకార ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొలుగూరి విజయ్ కుమార్ తెలిపారు. పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో ఆదివారం జరిగిన సమావేశంలో మందమర్రి పట్టణ జేఏసీ కన్వీనర్ గా నెరువట్ల శ్రీనివాస్, కో కన్వీనర్లు గా మంతెన



సుమన్, ముల్కల రమేష్, కే రామకృష్ణ, నందిపేట రాజు, నెరువట్ల సుజిత్, గడ్డం అనిల్, కోలుగురి పృథ్వీరాజ్, బత్తుల సరిత, బొడ్డు వినోద, సకినాల సాయికృష్ణ, ఎంవి గుణ, కాసిపేట స్వామి, తోకల నిరోష, మందమర్రి పట్టణ జేఏసీ గౌరవ అధ్యక్షులుగా ఉప్పులేటి నరేష్ లు ఎన్నికయ్యారు. మంచిర్యాల జిల్లా గౌరవ అధ్యక్షులుగా పుల్లూరి లక్ష్మణ్, కన్వీనర్ గా చిప్పకుర్తి ఐలయ్య, జంగంపల్లి రామస్వామి, పల్లె సమ్మయ్య, నందిపేట రవి, దరిపల్లి కనకయ్య, సిర్ర దివాకర్, నేరెళ్ల శంకరయ్య, ఎలుకలపెల్లి మల్లేష్, సుద్దాల జనార్ధన్, ఆసంపల్లి రాయమల్లు, బచ్చలి నరసయ్య, వేల్పుల కిరణ్, చిలుముల కుమార్, మామిడిపల్లి ప్రకాష్, కొంకటి శ్రీనివాస్, కాసిపేట స్వామి లను ఎన్నుకున్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**దస్తురాబాద్,జూన్ 1 సూర్య మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996 - 97 చదువుకున్న పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆనాటి గురువులతో కలిసి సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గురువులను సత్కరించారు. అనంతరం కుటుంబాల పరిచయం, ఆనాడు



చదువుకున్న రోజులలో జరిగిన మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. తదనాంతరం ఆడి పాడి సందడి చేశారు. ఈ సమ్మేళనంలో గురువులు దేవయ్య, విజయ్ కుమార్, సత్యనారాయణ రావు, సదానందం, రఘునాథ్, 1996-97 సంవత్సరా పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**భైంసా రూరల్,జూన్ 01,సూర్య మేజర్ న్యూస్** భైంసా మండలం మాటేగాం గ్రామంలోని 2006-2007వ సంవత్సరపు పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను




ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. అంతే కాకుండా విద్యార్థులు ఒకరినొకరు బాగోగులు తెలుసుకుంటూ అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు భూమారావు, ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, సుభాష్, విఠల్, విద్యార్థులు ఉన్నారు.

## పొన్నారం జడ్పీఎస్ఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మందమర్రి, జూన్ 1, సూర్య మేజర్ న్యూస్. మందమర్రి మండలంలోని పొన్నారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006 - 07 సంవత్సరంలో 10వ తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన వేడుకలో పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి బాల్యంలో గడిపిన మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా విద్యాబుద్దులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన ఉపాద్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం అనంతరం బాల్యమిత్రులు కలిసి చదువుకున్న పాఠశాలలో కలుసుకొని ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం జీవితంలో మరిచి పోలేనిదని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో నాటి ఉపాద్యాయులు రవి, శ్రీనివాస్, నగేష్, రాంచందర్, తిరుమల, విద్యార్థులు పాల్గొన్నారు.

## డి ఎ లు విడుదల చేయాలని సి ఎస్ కు ఫ్యాక్స్

**కాగజ్నగర్ , జూన్ 1 , సూర్య మేజర్ న్యూస్:** ఉద్యోగులకు, పెన్షన్ దారులకు పెండింగ్ డి.ఏ బకాయిలు తెలంగాణ రాష్ట ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 న విడుదల చేయాలని రాష్ట ముఖ్యకార్యదర్శికి ఫ్యాక్స్ ద్వారా వినతి పత్రం సమర్పించినట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ తెలియజేశారు.నిత్యావసర వస్తువుల పెరిగిన ధరల కనుగుణంగా ఉద్యోగుల,పింఛనుదారుల కరువు బత్యం(డి.ఏ)లు ఎప్పటి కప్పుడు ప్రభుత్వం పెంచుతూ ఉంటుంది అలాంటిది తెలంగాణా ప్రభుత్వం 5 డి.ఏ లు పెండింగ్ లో పెట్టి ఉద్యోగులను, పెన్షన్ దారులను ఇబ్బందుల పాలుజేస్తూ దేశంలో 5 డి.ఏ లు పెండింగ్లో పెట్టిన మొదటి రాష్ట్రంగా మన తెలంగాణ నిలిచింది. ఇప్పటికైనా రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా డిఏలు విడుదలచేసి ఉద్యోగ,పింఛన్ దారుల మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరావు,కోటేశ్వరరావు, యు.నారాయణ,పురుషోత్తం,రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సును వినియోగించుకోండి - తహసిల్దార్ మధుకర్

**కాగజ్నగర్, జూన్ 1, సూర్య మేజర్ న్యూస్:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండల తహసిల్దార్ మధుకర్ ఒక ప్రకటనలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 3 నుండి 20 వ తారీకు వరకు నిర్వహిస్తున్న రెవెన్యూ భూ భారతి సదస్సును కాగజ్ నగర్ మండలంలోని ప్రజలందరూ సద్వినియోగ పరుచుకోవాలని ఆయన తెలిపారు.



## 3 నుంచి 18 వరకు గ్రామ సభలు

**భీమిని,మే1,సూర్య మేజర్ న్యూస్:** ఈనెల 3 దవ తేది నుంచి 18వతేదీ వరకు భూ ముల సమస్య ల పైగ్రామ సభలు లు నిర్వహించడం జరుగుతుందని తహసీల్దారు బికర్ణదాస్ ప్రకటనలో తేలిపారు, 3 న అక్కలపెల్లి, తిమ్మాపూర్, 4న కర్జీ భీంపూర్, పెద్ద తిమ్మా పూర్, 5న వెంకటాపూర్, లక్ష్మి పూర్, 6, 9న వీగాం, కేస్లాపూర్, 10మల్లీడి, వాడాల, 11న చిన్నగుడిపేట్, రాంపూర్, 12న భీమిని, చిన్నగుడిపేట్, 13భీమిని, పెద్దపేట్, 14రాజారం, కమల పూర్,16న పెద్దపేట్, పోతేపల్లి,17,18,న రామరావుపేట, తంగళ్లపల్లి, బిట్టూరుపల్లి గ్రాలలో గ్రామ సభలు ఉన్నాయని తెలిపారు.

## సీఎం సాహాయ నిధి చెక్కులను అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి - ఆడే గజేందర్

**నేరడిగొండ జూన్ 1 సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం నిధి చెక్కులను బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడే గజేందర్ పంపిణీ



చేశారు. మండాజి ప్రనిత్ కు 60000, కుమారి గ్రామానికి చెందిన ఎల్టీ లావణ్య కు 12000, రూపాయల సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆడే వసంతరావు, రాజశేఖర్ రెడ్డి, రమేష్,కపిల్, బూత్ నియోజకవర్గ యువజన నాయకులు బద్దం పోతారెడ్డి, సద్దాం, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## శబరిమాత ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి - ఆడే గజేందర్

**నేరడిగొండ జూన్ 1 సూర్యా మేజర్ న్యూస్:** నేరడిగొండ మండల కేంద్రంలోని శబరిమాత ఆలయ వార్షికోత్స వంలో ముఖ్యఅతిథిగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ పాల్గొన్నారు మండల నాయకులతో కలిసి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆడే గజేందర్ కు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు లక్షల తో శబరిమాత ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తానని ఆలయ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వెంకటరమణ, ఆడే వసంత్, రాజు రెడ్డి, తిత్రి నారాయణ సింగ్, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.